జాతీయ తెలుగు దినపత్రిక


# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కొసం

ఖమ్మం

గురువారం 5

డిసెంబర్ 2024

## ప్రజల భవిష్యత్ నిర్ణయించే ఆయుధం ఓటు




# ప్రజారంజక పాలన అందిస్తున్న ప్రభుత్వం



సంజీవరెడ్డి భవన్-ఖమ్మం విలేఖరుల సమావేశంలో పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజారంజక పాలన అందిస్తున్న ప్రభుత్వంపై కొంతమంది బురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నారనీ ,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏడాది కాలం లోనే అనేక సంక్షేమ పథకాలను అమలుపరిచిన ఘనత ప్రజాపాలన అందిస్తున్న ప్రజాపాలన దేనని గత బిఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాలా పరిస్థితి తీసుకెళ్లి, రాష్ట్రాన్ని పదేళ్ల పరిపాలనలో పూర్తిగా ధ్వంసం చేసినారనీ ఆ విధ్వంసకాండ నుంచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలకు సంక్షేమ పథకాలు ఇచ్చుకుంటూ మీరు చేసిన అప్పులకు ప్రతినెల వడ్డీలు చెల్లిస్తూ రాష్ట్రాన్ని ప్రభుత్వాన్ని అభివృద్ధి పథంలో నడుపుకుంటూ ప్రజలకు పథకాలు అందించుకుంటూ ముందుకు నడుస్తుంది అలాంటి ప్రభుత్వంపై బి ఆర్ఎస్ నాయకులు ద్వంద వైఖరితో మాట్లాడడం గ్రామసభల్లో ప్రజలను రెచ్చగొట్టడం ప్రజలకు సంక్షేమ పథకాలు అందకుండా చేయడం, అనేక గందరగోళాలని సృష్టిస్తున్నారు

## తెలంగాణలో మాదిగలకు 12శాతం రిజర్వేషన్లు కల్పించాలి

- జిల్లాల వారీగా వర్గీకరణ చేపట్టాలి
- కృష్ణమాదిగ 1994 డిమాండ్ పాత చింతకాయ పచ్చడి
- మాదిగ జేఏసీ 12శాతం డిమాండ్ శాస్త్రీయమైనది
- ఫిబ్రవరి 2న హైదరాబాద్లో జరిగే విద్యార్థి-యువగర్జన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి
- పార్లమెంట్లో చట్టం చేయకుండా మాదిగలను మోసంచేసింది బిజెపి పార్టీ



## ప్రగతిశీల మహాసభను జయప్రదం చేయండి



# సూపర్ లైట్ టెక్నాలజీతో మర్డర్ కేసు సాక్ష్యాలు

**హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన మీర్‌పేట్ మాధవి మర్డర్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇప్పటికే ఈ కేసులో పోలీసుల అదుపులో ఉన్న గురుమూర్తి తానే ఈ హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. కానీ పోలీసులు మొదట మిస్సింగ్ కేసుగా దీన్ని నమోదు చేశారు . మిస్సింగ్ కేసును మర్డర్ కేసుగా మార్చాలి అంటే అనేక ఆధారాలు పోలీసులు సేకరించాల్సి ఉంటుంది. కానీ అనూహ్యంగా ఈ కేసులో మాధవి హత్యకు గురి అయినట్టు ఎలాంటి ఆనవాళ్లు లభించలేదు. దీంతో పోలీసులు పలు రకాలుగా ఈ కేసును ప్రూవ్ చేసేందుకు సిద్ధమయ్యారు. గతంలో ఇలాంటి కేసులు నమోదు అయిన రాష్ట్రాల నుండి ఎక్స్‌పర్ట్ టీమ్‌లను రాచకొండ పోలీసులు సంప్రదించారు. ఇక తాజాగా మన రాష్ట్రంలో ఉన్న ఫోరెన్సిక్ నిపుణులను రంగంలోకి దింపారు. మృతదేహానికి సంబంధించిన ఎలాంటి ఆనవాలు లభించలేదు. కాబట్టి క్లూస్ టీం కు లభించిన హెయిర్ శాంపిల్ ఆధారంగా డిఎన్ఏ పరీక్షకు పంపించారు. ఒకవేళ అధికారులకు లభించిన డి ఎన్ ఏ శాంపుల్ తో గురుమూర్తి పిల్లల హెయిర్ డిఎన్ఏ ఒకటే అని తేలితే, ఆ రిపోర్టును పోలీసులు కోర్టుకు సమర్పించి గురుమూర్తి పై మర్డర్ కేసును నమోదు చేయనున్నారు.మరోవైపు ఎఫ్ఎస్ఎల్ అధికారులు మరో టెక్నాలజీని ఉపయోగించి ఆధారాలను సమర్పించనున్నారు. సూపర్ లైట్ టెక్నాలజీ ద్వారా మనిషి కంటికి కనిపించని ద్రవపదార్థాలను సూపర్ లైట్ టెక్నాలజీ ద్వారా కనిపెట్టవచ్చు. ఎస్ఎస్ఎల్ అధికారులు మీర్‌పేట్ కేసులో ఈ టెక్నాలజీని ఉపయోగించనున్నట్లు తెలుస్తోంది. ఈ టెక్నాలజీ ద్వారా ఇప్పటికే గురుమూర్తి ఇంట్లో రక్తపు మరకలను సేకరించారు. మాధవిని హత్య చేసిన తర్వాత గురుమూర్తి ఇంట్లోనే బాత్రూంలోనే మాధవి మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా చేశాడు. ఆ తర్వాత ముక్కలను ఒక బకెట్లో ఉడకబెట్టాడు. శరీర భాగాలు ఉడికించేందుకు వాటిని నీటిలో వేసి వాటర్ హీటర్ పెట్టాడు. ఆ తర్వాత ముక్కలను ఫ్లెష్ చేసి బాత్రూం మొత్తాన్ని పదిసార్లు కడిగాడు. మరికొన్ని శరీర భాగాలను బకెట్ లో ఉంచినట్లు పోలీసులు తెలిపారు. కాగా నిందితుడు ఇంట్లో నుండి బయటకు వెళ్లిన సీసీ కెమెరా విజువల్ కూడా పోలీసులకు దొరికింది.అత్యంత అరుదైన కేసుగా రాచకొండ పోలీసులు మీర్‌పేట్ కేసును పరిగణిస్తున్నారు.. దీంతో కేసుకు సంబంధించిన మరింత ఆధారాల కోసం ఇతర రాష్ట్రాల నుండి ఇదే తరహాలో నమోదైన మర్డర్ కేసులు దర్యాప్తు చేసిన అధికారులను రాచకొండకు పిలిపించారు. వారి సలహాలు సూచనలను సైతం పోలీసులు తీసుకుంటున్నారు. త్వరలోనే కేసు కు సంబంధించిన ఆధారాలను కోర్టుకు సమర్పించి నిందితుడు గురుమూర్తికి శిక్షపడేలా చేస్తామంటూ పోలీసులు చెబుతున్నారు.




# అటవీ పార్కులో రైతులకు ఆంక్షలు పెట్టొద్దు

**సందర్శకుల కోసం రిజిస్టర్ ఏర్పాటు చేయాలి**

**అంబరిపేట పార్కును సందర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**జగిత్యాల :** జగిత్యాల రూరల్ మండలం అంబారిపేటలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్కులో ముఖ్యంగా అంబారిపేట రైతులకు టికెట్ వంటి ఎలాంటి ఆంక్షలు పెట్టొద్దని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అటవీశాఖ అధికారులకు సూచించారు.శనివారం జగిత్యాల అర్బన్ అంబారిపెట పార్క్ ను పట్టభద్రుల ఎమ్మెల్సీజీవన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి,మున్సిపల్ కౌన్సిలర్స్, కాంగ్రెస్ నాయకులతో కలిసిసందర్శించారు.ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి అటవీ శాఖ జగిత్యాల రేంజ్ ఆఫీసర్ పద్మారావు పూలమొక్క అందించి స్వాగతం పలికారు.నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్సీపార్కులో తిరిగి పలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూప్రధానంగా అంబారి పేట్ రైతులకు ఏలాంటి ఆంక్షలు పెట్టొద్దన్నారు.అంబారి పేట్ రైతుల పొలాలకు దారి ఇదేనని చెబుతూ రైతులు పొలం దగ్గరికి వెళ్తే టికెట్ లాంటి ఆంక్షలు విధించరాదన్నారు.

అలాగే పార్కులో ఎంట్రీ, ఎగ్జిట్ రిజిస్టర్ లో ఆధారాలు గల ప్రూఫ్ లాంటి జాగ్రత్తలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే పార్కులో సెక్యూరిటీ ఉంటుందని జీవన్ రెడ్డి అన్నారు.పార్కు కు వచ్చిన సందర్శకులకు నీటి సమస్య, తదితర సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఫారెస్ట్ అధికారులకు సూచించారు.మెడికల్ కిట్ తో పాటు పలు జాగ్రత్తలు



తీసుకోవాలని జీవన్ రెడ్డి పేర్కొన్నారు.

కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్, బీట్ ఆఫీసర్ శ్రీనివాస్,కౌన్సిలర్లు దుర్గయ్య, హనుమండ్ల జయశ్రీ, నక్క జీవన్,ఆసియా సుల్తానా,కాంగ్రెస్ నాయకులు జున్ను రాజేందర్, రజినీకాంత్,బొల్లి శేఖర్,గిరిధర్, అల్లాల సరిత, రమేష్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# ఓటే వజ్రాయుధం

## ప్రిన్సిపల్ చలసాని హరికృష్ణ




**సత్తుపల్లి జనవరి25 ప్రజా జ్యోతి.**

జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల మదర్ తెరిసా ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలలో ఓటర్ దినోత్సవ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ విద్యార్థులకు అవగాహన సదస్సును శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా డిప్యూటీ తాసిల్దార్ శివకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ఓటే వజ్రాయుధంగా, ఎవరిని ఎన్నుకోవాలో నిర్ణయించుకునే ప్రత్యేక మన హక్కు అని, నీతి నిజాయితీగా వ్యక్తులను ఎన్నుకునేందుకు ఇచ్చిన మనకు మంచి అవకాశం అని అన్నారు. అనంతరం విద్యార్థులచే ఓటు ప్రతిజ్ఞ చేపించారు. ఓటు గురించి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురుకు వారు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎంవీ రామచంద్రరావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రామకృష్ణారెడ్డి, వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలభారతి విద్యాలయంలో మాక్ అసెంబ్లీ





**తల్లాడ, జనవరి 25 (ప్రజా జ్యోతి న్యూస్):**

స్థానిక బాలభారతి విద్యాలయంలో శనివారం జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాక్ అసెంబ్లీ చేశారు. విద్యార్థులే ముఖ్యమంత్రిగా, మంత్రులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించారు. అసెంబ్లీ సమావేశాలను కళ్ళకు కట్టినట్లుగా ప్రదర్శించారు. రాష్ట్ర ప్రభుత్వంలో బిల్లులు ఎలా ఆమోదం పొందుతాయో, పరిపాలన ఎలా సాగుతుందో అని శాసనసభ సమావేశం ద్వారా వారి వారి నియోజకవర్గంలో సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలో, వాదనలు, ప్రతివాదనలు వినిపించారు. ఈ కార్యక్రమంలో కేవిఎస్ఎం విద్యా సంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, ప్రిన్సిపల్ తాళ్ళూరి రామారావు, ఇంచార్జ్ యాచమనేని శశాంక్, సోషల్ టీచర్స్ కోపెల రాము, భాస్కరరావు, పాల్గొన్నారు.

# ప్రగతిశీల మహాసభను జయప్రదం చేయండి

**- అమర్లపూడి శరత్.**

**సత్తుపల్లి జనవరి25 ప్రజా జ్యోతి.**




ఇల్లందులో జరుగు ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభను,ఈ నెల 31న మహాసభను ఏర్పాటు చేస్తున్నామని,టియుసిఐ జిల్లా నాయకులు,పివిస్సి డబ్ల్యూ రాష్ట్ర నాయకులు అమర్లపూడి శరత్ శనివారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల కోసం వారి సౌకర్యాల కోసం గత 25 సంవత్సరాలుగా కార్మిక సమస్యలపై ఆందోళన నిర్వహించిందని, చాలీచాలని వేతనాలు, చట్టబద్ధ సౌకర్యాలు లేక, ప్రభుత్వ రంగ సంస్థల సింగరేణి సంస్థలు కాంటాక్ట్ కార్మికుల బతుకులు కొట్టుమిట్టాడుతూనే ఉన్నాయని, గత ప్రభుత్వ కాలంలో ఒక్క ప్రయాస వేతన కాంట్రాక్ట్ కార్మికులకు పెంచలేదని,గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచుతామని, అధికారం వచ్చి సంవత్సర కాలం పూర్తవుతున్నప్పటికీ వేతనాలు పెంచలేదని వారు అన్నారు. సింగరేణి లాభాలలో వాటా 5000 రూపాయలు కాంట్రాక్ట్ కార్మికులైన సోలార్ తదితర డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న కార్మికులకు ఇంతవరకు ఇవ్వలేదని,సోలార్ పవర్ ప్లాంట్ లో పనిచేస్తున్న కార్మికులకు కాంట్రాక్ట్ కార్మికులకు ఇస్తున్న జీవోను అమలు చేయడం లేదని, సింగరేణిలో 30 సంవత్సరాలు పైగా సింగరేణి వే బ్రిడ్జిలు వద్ద పనిచేస్తున్న,బొగ్గు లారీ లోడింగ్, అన్లోడింగ్ ట్రాన్స్పోర్ట్,నర్సరీ సులబ్ వంటే ఎన్నో విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు ఇప్పటికీ కనీస వేతనాలు వర్తించడం లేదని ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే గతాన్ని సమీక్షించుకొని భవిష్యత్తు పోరాట కర్తవ్యం రూపొందించుకునేందుకు లక్ష్యంతో జనవరి 31న ఇల్లందులో జరుగు రాష్ట్ర రెండో మహాసభకు కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, నాగరాజు, దిలీప్, చందు, వెంకటేష్, రవి సురేష్, కుటుంబరావు తదితరులున్నారు.

# ప్రజల భవిష్యత్ నిర్ణయించే ఆయుధం ఓటు

**-కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్..**

**తల్లాడ(వైరా), జనవరి 25 (ప్రజా జ్యోతి న్యూస్):**







స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ 1950 జనవరి 25న ఎన్నికల సంఘం ఏర్పాటు అయిందని, 2011 జనవరి 25 నుండి ప్రతి సంవత్సరము ఓటర్ల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. బుల్లెట్ కంటే బ్యాలెట్ శక్తివంతమైనదని, చెప్పిన అబ్రహం లింకన్ చెప్పిన మాటలను గుర్తు చేస్తూ ఓటు ప్రజాస్వామ్యానికి పునాది, అని దేశ రాష్ట్ర భవిష్యత్తు నిర్ణయించే సాధనం అని అన్నారు. ప్రజల భవిష్యత్తును నిర్ణయించే ఆయుధం అని ఉన్నతమైన పాలకులను ఎన్నుకునేందుకు రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 326 మనకు ఓటు హక్కు కల్పించిందని, ఒక వ్యక్తి ఒక ఓటు, ఒక ఓటు ఒక విలువ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంయోగిత, ఎన్ ఎస్ ఎస్ పి ఓ. లింగారావు, ప్రిన్సిపల్ కృష్ణారావు, అధ్యాపకులు వేణు, నాగలక్ష్మి, నరేంద్ర, చైతన్య పాల్గొన్నారు.

# ప్రజారంజక పాలన అందిస్తున్న ప్రభుత్వం

**-జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన పాత్రికుల సమావేశం లో**

**-జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**



సంజీవరెడ్డి భవన్-ఖమ్మం విలేఖరుల సమావేశంలో పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజారంజక పాలన అందిస్తున్న ప్రభుత్వంపై కొంతమంది బురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నారనీ ,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏడాది కాలం లోనే అనేక సంక్షేమ పథకాలను అమలుపరిచిన ఘనత ప్రజాపాలన అందిస్తున్న ప్రజాపాలన దేనని గత బిఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాలా పరిస్థితి తీసుకెళ్లి, రాష్ట్రాన్ని పదేళ్ల పరిపాలనలో పూర్తిగా ధ్వంసం చేసినారనీ ఆ విధ్వంసకాండ నుంచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలకు సంక్షేమ పథకాలు ఇచ్చుకుంటూ మీరు చేసిన అప్పులకు ప్రతినెల వడ్డీలు చెల్లిస్తూ రాష్ట్రాన్ని ప్రభుత్వాన్ని అభివృద్ధి పథంలో నడుపుకుంటూ ప్రజలకు పథకాలు అందించుకుంటూ ముందుకు నడుస్తుంది అలాంటి ప్రభుత్వంపై బి ఆర్ఎస్ నాయకులు ద్వంద వైఖరితో మాట్లాడడం గ్రామసభల్లో ప్రజలను రెచ్చగొట్టడం ప్రజలకు సంక్షేమ పథకాలు అందకుండా చేయడం, అనేక గందరగోళాలని సృష్టిస్తున్నారు తస్మాత్ జాగ్రత్త మీ అందరికీ కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చి ప్రజలు బుద్ధి చెప్పారు అయినా మీరు మారట్లేదు ఇకనైనా ఇలాంటి చిల్లర రాజకీయాలు మానేసి ప్రజలకు ఏం కావాలో ప్రజలకు ఏం అవసరమో తెలుసుకొని మెలగాలని హితవు పలికారు. అనంతరం ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరియు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు కలిసి కట్టుగా రెండు కళ్ళలాగా పనిచేస్తూ సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ రాష్ట్ర అభివృద్ధిని మొదటి స్థానంలోకి తీసుకు రావటానికి అనుక్షణం కష్ట పడుతున్నారని,ఆర్థిక లోటు వున్న కానీ వాటిని అధిగమించి ముందుకు సాగుతున్న రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గాలి మాటలు మాట్లాడుతున్నారు అని మండిపడ్డారు.రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ... రాష్ట్ర పరిస్థితిని పదేళ్ల పరిపాలనలో అతలాకుతలం చేసి ఆర్థికంగా దెబ్బతీసి రాష్ట్రాన్ని దోచుకు తిన్న బిఆర్ఎస్ నాయకులు ఈరోజు కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను రాష్ట్ర అభివృద్ధిని చూసి మింగుడు పడక కారు కూతలు కూస్తున్నారు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించినారు...ఈ కార్యక్రమంలో వీరితో పాటు టీపీసీసీ సభ్యులు,ఓబీసీ సెల్ జిల్లా అద్యక్షులు,కామేపల్లి పిఎస్ సి ఎస్ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, ఐ ఎన్ టి యు సి, మహిళా, సేవాదళ్, మైనారిటీ జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,జిల్లా ఐ ఎన్ టి యు సి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ వై పాషా, జిల్లా OBC సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి సూర్యనారాయణ, నగర ఐ ఎన్ టి యు సి ,ఓబీసీ సెల్ అద్యక్షులు నరాల నరేష్,బాణాల లక్ష్మణ్,పర్వత శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీల్లో సాయిస్ఫూర్తి విద్యార్థుల ప్రతిభ



**సత్తుపల్లి జనవరి25 ప్రజా జ్యోతి.**

మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల సాయిస్ఫూర్తి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు క్రీడా పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ సాధించినట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ దేశిరెడ్డి రఘుపతి రెడ్డి శనివారం తెలిపారు. ఈనెల 22,23 తేదీలలో కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల క్రీడా మైదానంలో ఉమ్మడి జిల్లాల స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ గేమ్స్, అండ్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ గేమ్స్ లో సాయిస్ఫూర్తి కళాశాల విద్యార్థులు అనేక ఈవెంట్స్ లో విజయం కైవసం చేసుకున్నారు. ఈ మీట్ లో ఉమ్మడి జిల్లాకు చెందిన 8 కళాశాలలు పాల్గొన్నాయి. బాలుర వాలీబాల్ పోటీల్లో వరుసగా మూడుసార్లు ప్రథమ స్థానం సాధించి హ్యాట్రిక్ కైవసం చేసుకున్నారు. అదేవిధంగా బాలికల విభాగంలో వాలీబాల్ ప్రథమ స్థానం, టేబుల్ టెన్నిస్ ప్రథమ స్థానం, చెస్ ద్వితీయ స్థానం, బ్యాడ్మింటన్ సింగిల్ అండ్ డబల్ రన్నర్స్, బాలికల విభాగంలో వాలీబాల్ ప్రథమ స్థానం లాంగ్ జంప్ బాలికల ప్రథమ స్థానం,బ్యాడ్మింటన్ సింగిల్ అండ్ డబల్ రన్నర్స్, 200 మీటర్ల ద్వితీయ స్థానం, షార్ట్ పుట్ లో ద్వితీయ స్థానం, జావలిన్ త్రో లో ద్వితీయ స్థానం, డిస్కస్ త్రో తృతీయ స్థానం, ఇవే కాకుండా గతంలో కూడా అనేక విషయాలు కైవసం చేసుకున్నారని ఆయన తెలిపారు. ఈ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన వాలీబాల్ బాలురు, బాలికలు టేబుల్ టెన్నిస్ డబల్ బాలురు, లాంగ్ జంప్ బాలికలు ఫిబ్రవరి నెలలో 3,4 వతేదీల్లో జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ హైదరాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరుగు పోటీల్లో పాల్గొనున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి డాక్టర్ ఊటుకూరు శేషారత్నకుమారి మాట్లాడుతూ సాయిస్ఫూర్తి పాలిటెక్నిక్ విభాగం విద్యార్థులు మాత్రమే ఎక్కువ విజయాలు సాధించి,ఉమ్మడి ఖమ్మం జిల్లాకు పేరు ప్రతిష్టలు ఇనుమడింపజేశారు అని తెలిపారు. ఫిబ్రవరిలో ఆటల పోటీలో మరెన్నో విజయాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విజయం సాధించిన విద్యార్థులను అభినందిస్తూ, క్రీడలతో పాటు దేశభక్తి ని కూడా పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల డీన్ తోమ్మండ్రు రాంబాబు,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మాదిగలకు 12శాతం రిజర్వేషన్లు కల్పించాలి

- జిల్లాల వారీగా వర్గీకరణ చేపట్టాలి
- కృష్ణమాదిగ 1994 డిమాండ్ పాత చింతకాయ పచ్చడి
- మాదిగ జేఏసీ 12శాతం డిమాండ్ శాస్త్రీయమైనది
- ఫిబ్రవరి 2న హైదరాబాద్లో జరిగే విద్యార్థి-యువగర్జన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి
- పార్లమెంట్లో చట్టం చేయకుండా మాదిగలను మోసంచేసింది బిజెపి పార్టీ
- డప్పుల మోతకు వచ్చేది ఎమ్మార్పీఎస్ ముసుగులో బిజెపి, ఆర్ఎస్ఎస్, బీఆర్ఎస్ కార్యకర్తలు
- విలేకరుల సమావేశంలో మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

తెలంగాణలో మాదిగల జనాభా ప్రకారం 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, జిల్లాల వారీగా వర్గీకరణ చేపట్టాలని మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మేము ఎస్సీ వర్గీకరణ 7శాతం గల కృష్ణ మాదిగ డిమాండ్ కు పూర్తిగా వ్యతిరేకం అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం మాదిగ జేఏసీ, ఎస్సీ ఉప కులాల సంఘ నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పిడమర్తి రవి మాట్లాడుతూ... మందకృష్ణ మాదిగ పాత చింతకాయ పచ్చడి లాగా 1994 లో ఉన్న డిమాండ్ కు మూడు దశాబ్దాల కాలం తర్వాత డిమాండ్ కు ఎంతో వ్యత్యాసం ఉందని విమర్శించారు. మాదిగ జేఏసీ డిమాండ్ ప్రకారం తెలంగాణ మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, జిల్లాల వారిగా వర్గీకరణ జరగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. మహబూబ్ నగర్ లో ఎస్సీల్లో 90 శాతం మాదిగలు ఉన్నారని, వరంగల్, నల్గొండ, కరీంనగర్, ఖమ్మం, రంగారెడ్డి లలో 20శాతం, మిగతా జిల్లాల్లో మాలల కంటే మాదిగలు అధికంగా ఉన్నారని అన్నారు. 90శాతం ఉన్న మాదిగలకు 7 శాతం రిజర్వేషన్లు, 10 శాతం ఉన్న మాలలకు 6శాతం. కృష్ణ మాదిగ వర్గీకరణ వల్ల మాలలకు లాభం కలుగుతుందన్నారు.మాదిగలను మోసం చేసింది బిజెపి పార్టీ సికింద్రాబాద్ పెవిలియన్ గ్రౌండ్లో మోడీ మీటింగ్ పెట్టి పార్లమెంట్లో చట్టం చేస్తానని మోసం చేసిండు. ఇంతలో సుప్రీంకోర్టు తీర్పు వచ్చింది. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలలో బిజెపికి ఓట్లు వేయించుకున్న మోడీని పార్లమెంట్ లో చట్టం చేయాలని కృష్ణ మాదిగ బిజెపిని ఎందుకు డిమాండ్ చేయడం లేదన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో ఎక్కడా వర్గీకరణ ఎందుకు అమలు జరగడంలేదని నిలదీశారు. హైదరాబాద్ డప్పుల మోతకు వచ్చేది ఎమ్మార్పీఎస్ ముసుగులోని బిజెపి, ఆర్ఎస్ఎస్, బీఆర్ఎస్ వాళ్లేనని విమర్శించారు. వర్గీకరణ రావద్దని కోరుకునే వారిలో కృష్ణ మాదిగ, వివేక్ లు ఉన్నారన్నారు. కృష్ణ మాదిగ ఉద్యమం మొత్తం బిజెపి కోసం, వివేక ఉద్యమం కేవలం మంత్రి పదవి కోసమేనని దుయ్యబట్టారు. కృష్ణ మాదిగ ఈ వర్గీకరణ ఉద్యమాన్ని మరో 4 యేండ్లు నడిపి వచ్చే ఎలక్షన్లలో బిజెపికి ఓట్లు వేయించి బిజెపిని అధికారంలోకి తీసుకురావడమే ఆయన లక్ష్యంగా పనిచేస్తున్నాడని విమర్శించారు. 30 ఏళ్ల ఉద్యమంలో మాదిగలకు ఒరిగిందేమీ లేదన్నారు.

**సీఎం రేవంత్ రెడ్డి ని ఒప్పించి వర్గీకరణ చేద్దాం రా..**

సుప్రీం తీర్పుకు వెంటనే వర్గీకరణను అమలు చేస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వర్గీకరణ అమలుతో పాటు 30 ఏళ్లుగా నష్టపోయిన మాదిగల అభివృద్ధి కోసం ఆయనను కన్విన్స్ చేసి ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్రూమ్ లు, లోన్లు, ఉద్యోగాలు ఇప్పించాలని కోరారు. అదేవిధంగా ఫిబ్రవరి 2న హైదరాబాద్ ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థి యువగర్జన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకులు మట్టి గురుమూర్తి, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్, దక్కలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్నే రామారావు, బుడగ జంగం రాష్ట్ర అధ్యక్షులు మోటం సైదులు, తెలంగాణ మాదిగ పోరాట సంఘం ఎల్ వెంకటేశ్వర్లు, చర్మకారుల అధ్యక్షురాలు ఇటికెల లత, వడ్డెర సంఘం నాయకులు బత్తుల నగేష్, రాయల రాంబాబు, విజయ్ కుమార్, గద్దల వేణుబాబు, మేకల సత్యనారాయణ, మురళి, కనకపూడి వీరస్వామి, కొండపల్లి మధు, నండ్రు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అన్ని అర్హతలు ఉన్నా అన్యాయం చేశారు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**




ఔట్సోర్సింగ్ పద్ధతిలో డ్రైవర్ పోస్ట్ కు అన్ని అర్హతలు ఉన్నా తనకు అన్యాయం చేశారని ఖమ్మంకు చెందిన రేగళ్ల యాదగిరి ఆవేదన వ్యక్తం చేశాడు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రేగళ్ల యాదగిరి మాట్లాడుతూ... సెప్టెంబర్ 19, 2024లో ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో డ్రైవర్ పోస్ట్ కు నోటిఫికేషన్ విడుదల చేశారు. డ్రైవర్ పోస్ట్ కు కావలసిన అన్ని అర్హతలు ఉన్న తనను కాకుండా హ్యాండీక్యాప్డ్ తో పెన్షన్ తీసుకుంటూ, తనకంటే పది సంవత్సరాల సీనియారిటీ తక్కువ, అదేవిధంగా తనకంటే తక్కువ వయస్సు గల షేక్ అక్బర్ ను అక్రమ పద్ధతిలో ఎంపిక చేసి తనకు అన్యాయం చేశారని రేగళ్ల యాదగిరి ఆరోపించాడు. ప్రభుత్వం మెడికల్ కళాశాల – ఖమ్మం ప్రిన్సిపాల్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నాడు. నోటిఫికేషన్ ప్రకారం అన్ని అర్హతలు ఉన్న తనకే డ్రైవర్ ఉద్యోగం వస్తుందని ఆవేదన వ్యక్తం చేశాడు. జిల్లా అధికారులు విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు.

# బచ్చోడు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి

- పొంగులేటి, బట్టి ఇచ్చిన హామీ నీ వెంటనే అమలు చేయాలి.
- మాజీ జెడ్పిటిసి సభ్యురాలు చంద్ర అరుణక్క డిమాండ్



**తిరుమలాయపాలెం, జనవరి 25, ప్రజా జ్యోతి :**

తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని గత పది సంవత్సరాలుగా వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలు, ప్రజా పోరాటాల నిర్వహిస్తున్న పాలకులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని. 2023 జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎన్నికల్లో గెలిపిస్తే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు నెలల లోపు బచ్చోడు గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారని. ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథ) తెలంగాణ రాష్ట్ర నాయకురాలు ఇల్లందు మాజీ జెడ్పిటిసి సభ్యురాలు చంద్ర అరుణక్క అన్నారు. శనివారం బచ్చోడు గ్రామంలో అంబేద్కర్ సెంటర్లో జరిగిన జనరల్ బాడీ సమావేశం తిమ్మిడి హనుమంతరావు అధ్యక్షతన జరిగినది. ఈ జనరల్ బాడీ ఉద్దేశించి అరుణ అక్క మాట్లాడుతూ 2021లో భట్టి విక్రమార్క సీఎల్పీగా లీడర్ గా ఉన్న హయాంలో బచ్చోడు వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే తప్పనిసరిగా బచ్చోడు గ్రామానికి మండల కేంద్రం చేస్తానని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బచ్చోడు గ్రామం 25 గ్రామపంచాయతీలకు నాలుగు జిల్లాలకు సెంటర్ గా రవాణాకు పరిపాలన సౌలభ్యానికి అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్న న్యాయమైన డిమాండ్ బచ్చోడు కాబట్టి మంత్రులు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి బచ్చోడు గ్రామాన్ని నూతన మండలం చేయాలని డిమాండ్ ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు వెన్నబోయిన శ్రీనివాసరావు. మందుల రాజేంద్రప్రసాద్. అంగిరేకుల నరసయ్య. వేములపల్లి మల్లికార్జున్. తాటికొండ అనంత చారి. తిమ్మిడి హనుమంతరావు. ఆ మంచి దయాకర్. జక్కుల యాదగిరి. వెన్న బోయిన వెంకటరమణ. గొర్రెపాటి రమేష్. గొర్రెపాటి మోహన్. బోళ్ల వెంకట్రావు. బింగి రమేష్. ఉప్పుల మల్లయ్య. గొర్రెపాటి నరసయ్య. అంగిరేకుల పిచ్చయ్య. గొర్రెపాటి వీరస్వామి. అంగిరేకుల రమణ. తిమ్మిడి రఘుబాబు. గొర్రెపాటి దర్గయ్య. గొర్రెపాటి రవీందర్. రామనబోయిన బిచ్చాలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటును మించి ఏమి లేదు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**- 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ పీవీ రామకృష్ణ**





**తిరుమలాయపాలెం, జనవరి 25, ప్రజా జ్యోతి :**

ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని తిరుమలాయపాలెం తహసిల్దార్ పివి రామకృష్ణ అన్నారు శనివారం 15వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా తిరుమలాయపాలెం మండల వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై అధికారులు సిబ్బంది హై స్కూల్ విద్యార్థులు కస్తూర్బాయ్ పాఠశాల, కళాశాల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించి విద్యార్థినీ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు ఓటర్ల చేతిలో ఉన్నదని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పీవీ రామకృష్ణ, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్, డిప్యూటీ తాసిల్దార్ కనకం నరసింహారావు, మండల వ్యవసాయ శాఖ అధికారి నా రెడ్డి సీతారాం రెడ్డి, ఎంపీ ఓ సూర్యనారాయణ, ఏపీవో నరసింహారావు, కస్తూరిబాయ్ పాఠశాల ప్రిన్సిపాల్ కె రామకుమారి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి విజయ కుమారి, అంగన్వాడీ టీచర్స్ స్వరూప, కస్తూరి ఆశా కార్యకర్తలు సునీత, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## పద్మ అవార్డులను ప్రకటించిన కేంద్రం



**ప్రజా జ్యోతి**

నందమూరి బాలకృష్ణకు పద్మ భూషణ్ అవార్డు
AIGహాస్పిటల్స్ అధినేత DR. నాగేశ్వర్ రెడ్డి పద్మ విభూషణ్ అవార్డు
మంద కృష్ణ మాదిగకు పద్మ శ్రీ అవార్డు ప్రకటించిన కేంద్రం

## హైకోర్టు న్యాయమూర్తులను మర్యాదపూర్వకంగా కలిసిన పోలీస్ కమిషనర్







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి. శ్రీసుధా, జస్టిస్ భీమపాక నగేష్, జస్టిస్ కాజా శరత్ ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు శనివారం సాయంత్రం నగరంలోని ఎన్ఎస్పీ గెస్ట్ హౌస్ చేరుకున్న న్యాయమూర్తులు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

## బి ఆర్ ఎస్ పార్టీ వారు తప్పుడు ప్రచారాలు మాను కోండి

**- ఖమ్మం జిల్లా ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ గజ్జి సూర్యనారాయణ**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

దశాబ్ద కాలం అధికారంలో ఉండి ఏ ఒక్కరికి ఒక్క ఇల్లు కూడా ఇవ్వని గత ప్రభుత్వం, ప్రతిపక్ష నాయకులు ఇవాళ గ్రామ సభలలో ప్రజలను రెచ్చగొడుతున్నారు.ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందే విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుంది.దయచేసి అన్ని డివిజన్లు ప్రజలు ప్రజా పాలన సభలలో అధికారులు చెప్పే విషయాలను పాటిస్తూ అధికారుల సలహాలు సూచనలు తీసుకోవాలి.ఆరు గ్యారెంటీలతో ప్రజల కలను నెరవేర్చనున్న ప్రజా ప్రభుత్వం కొంత మంది బి.ఆర్.ఎస్ నాయకులు గ్రామసభలలో ప్రజలను రెచ్చగొట్టి అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారు.ప్రజా పాలన సభలో లేని ఎజెండాలను లేవనెత్తి ప్రజలని అయోమయానికి గురి చేసి గొడవలకు దారి తీస్తున్నారు. అటువంటి వారికి ఖబర్దార్. ప్రజలు అన్ని గమనిస్తున్నారు.పది సంవత్సరాలు అధికారంలో ఉండి నియోజకవర్గలలో ఏ ఒక్కరికి కనీసం రేషన్ కార్డు ఇవ్వలేదు.అలాంటి మీరు అధికారం కోల్పోయాక ప్రజల కష్టాల గురించి మాట్లాడటం ఎంతవరకు సమంజసము అనేది ప్రజలు గుర్తుచేసుకోవాలి.అమాయక ప్రజలను రెచ్చగొట్టి ప్రజా పాలన లో వచ్చే అధికారులను ఇబ్బంది పెట్టి పేద కుటుంబాలకు అన్యాయం చేసే దిశగా ఈ రోజు బి.ఆర్.ఎస్ చేస్తుంది. దయచేసి అన్ని డివిజన్ ప్రజలు గమనించి మీరు ఏ ఏ పథకాలకు అర్హులైనవారో ఆ పథకాలు పొందగలరు. ప్రజా పాలనలో ఎన్ని ఎజెండాలు ఉన్నాయో అధికారులు క్లుప్తంగా మీకు వివరిస్తారు. మీకున్న సందేహాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకోగలరు.ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుండడం తో బి. ఆర్.ఎస్ నేతలకు కడుపు మంటగా ఉంటుందని అందుకే చిల్లర వేషాలు వేస్తున్నారని గజ్జి సూర్యనారాయణ టి.ఆర్.ఎస్ నాయకులకు గట్టిగా వార్నింగ్ ఇచ్చారు.



## సేఫ్ హాండ్స్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**- మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్**

**-మధిర మండలంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం కృషి చేస్తున్న సేఫ్ హ్యాండ్స్ ఫౌండేషన్**

**మధిర ఆర్సి ప్రజా జ్యోతి**

మధిర మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు సేఫ్ హాండ్స్ ఫౌండేషన్ ఖమ్మం వారు చేస్తున్న సేవలు అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి పేర్కొన్నారు. మధిర మండలంలోని మాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సుమారు 60 వేల రూపాయల విలువైన పాఠశాల నేమ్ బోర్డు,సూచిక బోర్డు, సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో సాఫ్ట్వేర్ జాబ్ చేస్తూనే ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం మధిర మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు వివిధ రకాల సౌకర్యాలను అందజేస్తున్న సేఫ్ హాండ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు పోతుకూచి శ్రీ కళ్యాణ చక్రవర్తికి, ఫౌండేషన్ సభ్యులకు మండల విద్యాశాఖ తరఫున ప్రత్యేక అభినందనలుతెలియజేశారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ విద్య కోసం అందించిన టీవీల, దాతలు అందించిన వాటర్ ప్లాంట్ పరిరక్షణ కోసం సేఫ్ హాండ్స్ ఫౌండేషన్ సహకారంతో ఎనిమిది సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అంతేకాక పాఠశాల గణిత ఉపాధ్యాయుడు సేఫ్ హాండ్స్ ఫౌండేషన్ మధిర ప్రాంత సమన్వయకర్త మేడేపల్లి శ్రీనివాసరావు, సంక్రాంతి శ్రీనివాసరావు ల ద్వారా పాఠశాలకు నేమ్ బోర్డు, సూచిక బోర్డు లేదని తెలుసుకొని వాటిని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, పాఠశాల అభివృద్ధికి అనునిత్యం చేయూత అందిస్తున్న హ్యాండ్స్ ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. అనంతరం సేఫ్ హ్యాండ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ పాఠశాల విద్య విద్యార్థి భవిష్యత్తుకు పునాది, కావున అన్ని సౌకర్యాలు సమకూరినట్లయితే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తూ ఉన్నత స్థాయికి చేరుకుంటారని, ఆదిశగా సేఫ్ హ్యాండ్స్ ఫౌండేషన్ వివిధ సేవా కార్యక్రమాలను



చేపట్టడం జరుగుతుందని తెలిపారు. విలువలతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కొరకు సేఫ్ హాండ్స్ ఫౌండేషన్ సహకారం ఎప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు.అనంతరం సేఫ్ హ్యాండ్స్ ఫౌండేషన్ మధిర ప్రాంత సమన్వయకర్త మేడేపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ 2009 నుంచి సేఫ్ హ్యాండ్స్ ఫౌండేషన్, ఖమ్మం వారితో కలిసి పని చేయడం జరిగిందని, అప్పటినుంచి నిరుపేద ప్రతిభ విద్యార్థులకు ప్రతి సంవత్సరం 2.5 లక్షల రూపాయల చొప్పున ఉపకార వేతన రూపంలో అందించడం జరిగిందని, ప్రస్తుతం పాఠశాలల భౌతిక అవసరాలపై దృష్టి సారించి, దెందుకూరు, చిలుకూరు, సిరిపురం ఉన్నత పాఠశాలకు డ్యూయల్ డెస్క్ లు, సీలింగ్ ఫ్యాన్లు, మైక్ సెట్స్, ఫర్నిచర్ ను అందించడం జరిగిందని తెలిపారు. చక్కని సేవా కార్యక్రమాలు అందిస్తున్న సేఫ్ హ్యాండ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు కళ్యాణ చక్రవర్తి అభినందనలు తెలియజేస్తూ, ఫౌండేషన్ లో భాగస్వామ్యం కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దీవి సాయి కృష్ణమాచార్యులు, సంక్రాంతి శ్రీనివాసరావు ,కొలగాని ప్రసాదరావు, మేడేపల్లి శ్రీనివాసరావు, చౌడవరపు సునీత, రెంటపల్లి భాగ్య శ్రీనివాసరావు, షేక్ ఇబ్రహీం , బొగ్గుల శ్రీనివాసరెడ్డి, లావుడ్య రవికుమార్, ఎం వర ప్రసాద్, పగిడిపల్లి ఇస్సాక్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు నిర్వహణ










-ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం
-పాత కలెక్టరేట్ నుంచి పాత బస్టాండ్ వరకు ఓటర్ చైతన్య ర్యాలీ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

జిల్లాలో జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల (పాత కలెక్టరేట్) నుంచి పాత బస్టాండ్ వరకు ఓటు ప్రాముఖ్యత వివరిస్తూ ఓటర్ చైతన్య ర్యాలీ విజయవంతంగా జరిగింది. ర్యాలీ ముగింపు సందర్భంగా పాత బస్టాండ్ ఏరియాలో మానవ హారం నిర్వహించి ఓటు హక్కు గొప్పతనాన్ని అధికారులు వివరించారు. అనంతరం శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో సీనియర్ సిటిజెన్ల కు సన్మానం చేశారు. ఓటుహక్కు ప్రాముఖ్యతపై పాఠశాలల్లో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి జిల్లా అధికారులు మెమెంటో, సర్టిఫికెట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా క్రీడలు, యువజన సంక్షేమ అధికారి సునీల్ రెడ్డి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవికుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈవో నాగేశ్వరావు పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి

కల్లూరు జనవరి 25(ప్రజా జ్యోతి):



మేజర్ గ్రామపంచాయతీని తీర్చిదిద్దాలనే సదుద్దేశంతో స్పెషల్ ఆఫీసర్ సహకారంతో ఈవో నాగేశ్వరరావు ప్రత్యేక దృష్టి సారించారు. శనివారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోగల ఎన్ఎస్పి పరిసర ప్రాంతాల్లో గుంతలు పడిన చోట గ్రావెల్ తోలించి డోజర్ సహాయంతో సరి చేయించారు. నీటి నిల్వలను తొలగించి అపరిశుభ్రంగా ఉన్న ప్రదేశాల్లో బ్లీచింగ్ చల్లించారు. వాటర్ లీకేజీలు ఉన్న ప్రాంతాన్ని పరిశీలించి వాటిని అరికట్టారు. డివైడర్ పైన ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి డివైడర్ కు ఇరువైపులా పేరుకుపోయిన మట్టిని డోజర్ సహాయంతో తొలగించి ట్రాక్టర్ల ద్వారా ఆ మట్టిని వేరే ప్రాంతానికి తరలించారు. మెయిన్ రోడ్ లో రోడ్డుకిరువైపులా ప్లాస్టిక్ కవర్లను తొలగించారు. గురుకుల పాఠశాల పక్కన ఉన్న కాలువలో మురుగునీరు చేరడంతో దోమలు చేరి విద్యార్థులకు అనారోగ్యాలు కాకుండా జెసిబి సహాయంతో కాలువలు తీయించి నీరు నిలవకుండా దోమలు చేరకుండా ఉండేవిధంగా ఏర్పాటు చేశారు. ఇంత మంచి కార్యక్రమాలని దగ్గరుండి చూసుకుంటున్న ఈవో నాగేశ్వరరావు పనితనాన్ని చూసి గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండండి

-స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ లింగాల ప్రశాంత్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

సైబర్ నేరగాళ్లు అనేక రకాల జిత్తులు ఉపయోగిస్తున్నారని మధ్య వయస్కులు వృద్దులు దుర్భలులై ఉంటారని యువత మోసగాళ్లు పన్నిన ఉచ్చులో పడుతున్నారని సైబర్ నేరగాళ్ల ఉచ్చులో ప్రజలు పడోద్దని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వైరా రోడ్డు నందు గల మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ లింగాల ప్రశాంత్, చర్చి రోడ్ బ్రాంచి మేనేజర్ శ్రీ మురళీ కృష్ణ తెలియజేశారు. ఈరోజు ఉదయం స్థానిక ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు ప్రజలకు సైబర్ నేరగాళ్ల నుండి అప్రమత్తంగా ఉండాలని చూచిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ నేరగాళ్ల గురించి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ. మొబైల్ నెంబర్ చట్టవిరుద్ధ కార్యకలాపాలకు ఉపయోగించబడిందని టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ( టిఆర్ఏఐ) నుండి కాల్స్ చేస్తున్నామని మోసగాడి నుండి కాల్స్ యస్.ఎం.యస్. వస్తుంది సైబర్ నేరగాళ్ల మీ ఫోన్ సేవలు నిలిపివేయబడుతున్నాయని కూడా చెబుతారని అన్నారు. ఆతర్వాత సైబర్ క్రైమ్ పోలీసు విభాగం అధికారిగా నటిస్తూ మోసగాళ్లుకు కాల్ ఫార్వర్డ్ చేయబడుతుందని తెలియజేశారు. ఒక పోలీసు అధికారిగా నటిస్తూ మోసగాడు బాదితుడు లేదా బందువుపై నేరం ఆరోపణలు చేస్తాడని నకిలీ సిబిఐ అధికారి వీడియో లేదా ఆడియో కాల్ ద్వారా విచారణ జరిపి డిజిటల్ అరెస్టు అని మోసగాడు బెదిరిస్తాడని తెలిపారు. కస్టమర్ వద్ద పార్శిల్ చిక్కుకుందని మీ పేరు మీద క్రెడిట్ కార్డు జారీ చేయబడింది కుటుంబ సభ్యుడిని అరెస్టు చేశారని, స్టాక్స్ ట్రేడింగ్ చేయడం ద్వారా ధనవంతులు అవండి అంటూ, కెవైసి గడువు ముగిసిందని సులభమైన పనులు నుండి పెద్ద మొత్తంలో సంపాదించండి అని తదితర అంశాలపై సైబర్ నేరగాళ్లు బ్యాంక్ ఖాతాలలో బడ్బులు మాయం చేస్తారని ప్రజలు గమనించాలని ఎటువంటి సందేహాలు ఉన్నా వెంటనే సంబంధిత బ్యాంక్ అధికారులను కలిసి సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.




# రొంపిమళ్ల గ్రామం నుండి యండపల్లి గట్టు వరకు బీ టీ రోడ్డు నిర్మాణం పూర్తి

-డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన రొంపిమళ్ల గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాసరావు

మధిర ఆర్సి ప్రజా జ్యోతి



మధిర మండల పరిధిలోని రొంపిమళ్ల గ్రామం నుండి యండవల్లి గట్టు వరకు బిటి రోడ్డు నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రెండు కోట్ల 80 లక్షల నిధులను మంజూరు చేశారు. నిధులు మంజూరు వెంటనే కాంట్రాక్టర్ లు మేడ సురేష్, రమేష్ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చే బిటి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేశారు. ఎంతోకాలంగా ఇబ్బంది పడుతున్న ఆ గ్రామ ప్రజలు అడిగిన వెంటనే రోడ్డు నిర్మాణానికి నిధులను మంజూరు చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి, పనులను వేగవంతంగా పూర్తి చేసిన కాంట్రాక్టర్ మేడ సురేష్ , కాంట్రాక్టర్రమేష్, పంచాయతీరాజ్ డిఇ కోటేశ్వరరావు గారికి, ఏ ఈ జి నరేష్ కి, వర్క్ ఇన్స్పెక్టర్ జి కిషోర్ కి ఆ గ్రామం తరపున ప్రజలు మరియు రొంపిమల గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లమందల శ్రీనివాసరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# యాదవుల సమగ్రాభివృద్ధి కై కృషి చేస్తా

-కూరాకుల నాగభూషణం యాదవ్




ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

తెలంగాణ యాదవ మహాసభ నూతన జిల్లా అధ్యక్షులుగా కూరాకుల నాగభూషణం యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నిక.. మహిళా జిల్లా కన్వీనర్ గా చిత్తారి ఇందుమతి యాదవ్..కార్యదర్శిగా గుమ్మా రోశయ్యఏకగ్రీవ ఎన్నిక.. తెలంగాణ రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో, కార్పొరేషన్ చైర్మన్ లలో, పార్టీ పదవులలో యాదవులకు సముచిత స్థానం కల్పించాలని, తెలంగాణ ప్రభుత్వంలో మంత్రివర్గంలో యాదవులకు అవకాశం కల్పించాలని, ఖమ్మం జిల్లాలో యాదవుల అభివృద్ధి కోసం సమీకృత గొర్రెల మార్కెట్ కు కేటాయించిన నాలుగున్నర ఎకరాల భూమిని వేరే అవసరాల కోసం కేటాయించడాన్ని విరమించుకొని యాదవులకే కేటాయించాలని తెలంగాణ యాదవ మహాసభ ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కూరాకుల నాగభూషణం యాదవ్ పేర్కొన్నారు. ఈరోజు ఖమ్మం లో రోటరీ నగర్ లో మార్కస్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ యాదవ మహాసభ జిల్లా జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ మహాసభలో నూతన అధ్యక్ష కార్యదర్శులుగా కూరాకుల నాగభూషణం యాదవ్, కార్యదర్శిగా గుమ్మా రోశయ్య యాదవ్, మహిళా విభాగం జిల్లా కన్వీనర్ గా చిత్తారి ఇందుమతి యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కూరాకుల నాగభూషణం యాదవ్ మాట్లాడుతూ యాదవుల సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తానని యాదవుల అభివృద్ధి కోసంరాజు లేని పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో యాదవ సంఘం నాయకులు పగడాల నాగరాజ్ యాదవ్, పుచ్చకాయల వెంకటేశ్వర్లు యాదవ్, మేకల సుగుణ రావు యాదవ్, బారి. మాల్సూర్ యాదవ్,చక్కిలాల మోహన్రావు యాదవ్, ముక్కాల కమల యాదవ్, కూరాకుల వలరాజు యాదవ్, ఎర్రబోయిన గోవిందరావు యాదవ్, చావలి నాగరాజు యాదవ్, గోసు వీరభద్రం యాదవ్, దూదిపాల రాంబాబు యాదవ్, మూడుముంతల గంగరాజు యాదవ్, కోడి లింగయ్య యాదవ్, సారిక రాము యాదవ్,ఇమ్మడి తిరుపతిరావు యాదవ్, రాసాల మోహన్ రావు యాదవ్ ,జడల వెంకటేశ్వర్లు యాదవ్, ఉమా శంకర్ యాదవ్, మీగడ శ్రీను యాదవ్,ధనియాకుల వీరస్వామి యాదవ్, అమరబోయిన వీరబాబు యాదవ్, చింతలచెరువు శ్రీనివాస్ యాదవ్, తెలగొర్ల లింగస్వామి యాదవ్, దాసరి వెంకన్న యాదవ్, భారీ సురేష్ యాదవ్,పొదిల పాపారావు యాదవ్, దొంగల తిరుపతిరావు యాదవ్, చిలకల వెంకటేశ్వర్లు యాదవ్, తంగిళ్ళ ఉపేందర్ యాదవ్, కొర్లపాటి నాగేశ్వరరావు, దూదిపాల నరసింహారావు, కర్రీ కుటుంబరావు,మార్గం శ్రీనివాస్ యాదవ్, సారిక పాపారావు యాదవ్, జెట్టి రామారావు యాదవ్, మద్దబోయిన భాస్కర్ యాదవ్తదితరులు పాల్గొన్నారు.